ఆంధ్రప్రభ

# గ్రామీణ భారత అభివృద్ధిలో శశి కళాశాల విద్యార్థులు

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 5 (ప్రభ న్యూస్)** స్థానిక శశి ఇంజనీరింగ్ కళాశాల యు.బి.ఎ సెల్ వారు "ఉన్నత్ భారత్ అభియాన్" కార్యక్రమంపై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రీజనల్ కోఆర్డినేటర్ డా? బి. పాపని, ఉన్నత్ భారత్ అభియాన్ రీజనల్ కోఆర్డినేట్ ఇన్స్టిట్యూట్, ఆంధ్ర యూనివర్సిటీ వారు విచ్చేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ముఖ్య అతిధిగా విచ్చేసిన వారిని ఆహ్వానిస్తూ కళాశాల యు.బి.ఎ విభాగం వారికి తన అభినందలను తెలియజేసారు.

దేశాభివృద్ధిలో యువతను భాగస్వాములుగా చేర్చడం కోసం కేంద్ర మానవ వనరుల శాఖ ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తమ కళాశాల సమీప గ్రామాలైన కొంద్రుప్రోలు, కొమ్ముగూడెం, వెంకట్రామన్నగూడెం, పడాల, కడియద్ద గ్రామాల అభివృద్ధికి కళాశాల యు.బి.ఎ సెల్ కృషిచేస్తుందని తెలియజేస్తూ, ఈ కార్యక్రమం ఆంధ్రా యూనివర్సిటీ యు.బి.ఎ నోడల్ అధికారి ప్రొఫెసర్ జి.నాగరాజా గారి పర్యవేక్షణలో జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిధి. డా? బి. పావని మాట్లాడుతూ, యు.బి.ఎ యొక్క ఆశయాలు మరియు లక్ష్యాలను వివరిస్తూ, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న కళాశాలలోని విద్యార్థులు తమ సమీప గ్రామాలలో ఉండే సమస్యలను విశ్లేషించి, పరిష్కారాన్ని సూచించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

ఈ వర్క్షాప్ లో భాగంగా డా. వై. ఎస్. ఆర్. హార్టికల్చరల్ యూనివర్శిటీ నేల శాస్త్రం శాస్త్రవేత్త డా. వి. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం మరియు నీటి వనరుల వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా? మహమ్మద్ ఇస్మాయిల్, వివిధ విభాగాల అధిపతులు, యు.బి.ఎ. కోఆర్డినేట్ సల్మాన్ బాష మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉన్నత్ భారత్ అభియాన్ గ్రామీణ భారత అభివృద్ధిలో శశి ఇంజనీరింగ్ విద్యార్థులు

**తాడేపల్లిగూడెం, ఆంధ్ర సింహం ప్రతినిధి :**

స్థానిక శశి ఇంజనీరింగ్ కళాశాల యు.బి.ఎ సెల్ వారు "ఉన్నత్ భారత్ అభియాన్" కార్యక్రమంపై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. పావని, ఉన్నత్ భారత్ అభియాన్ రీజనల్ కోఆర్డినేట్ ఇన్స్టిట్యూట్, ఆంధ్ర యూనివర్సిటీ వారు విచ్చేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ముఖ్య అతిధిగా విచ్చేసిన వారిని ఆహ్వానిస్తూ కళాశాల యు.బి.ఎ విభాగం వారికి తన అభినందలను తెలియజేసారు. దేశాభివృద్ధిలో యువతను భాగస్వాములుగా చేర్చడం కోసం కేంద్ర మానవ వనరుల శాఖ ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తమ కళాశాల సమీప గ్రామాలైన కొండ్రుప్రోలు, కొమ్ముగూడెం, వెంకట్రామన్నగూడెం, పడాల, కడియద్ద గ్రామాల అభివృద్ధికి కళాశాల యు.బి.ఎ సెల్ కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఆంధ్రా యూనివర్సిటీ యు.బి.ఎ నోడల్ అధికారి ప్రొఫెసర్ జి.నాగరాజా పర్యవేక్షణలో జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి. డాక్టర్ బి. పావని మాట్లాడుతూ, యు.బి.ఎ యొక్క ఆశయాలు మరియు లక్ష్యాలను వివరించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న కళాశాలలోని విద్యార్థులు తమ సమీప గ్రామాలలో ఉండే సమస్యలను విశ్లేషించాలని సూచించారు. ఈ వర్క్షాప్ లో భాగంగా డా. వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్శిటీ నేల శాస్త్రం శాస్త్రవేత్త డా. వి. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం, నీటి వనరుల వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ఇస్మాయిల్, వివిధ విభాగాల అధిపతులు, యు.బి.ఎ. కోఆర్డినేట్ సల్మాన్ బాష , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు



# శశిలో ఉన్నత్ భారత్ అభియాన్




**తాడేపల్లిగూడెం పెన్ పవర్ అక్టోబర్ 5:** స్థానిక శశి ఇంజనీరింగ్ కళాశాల యు.బి.ఎ సెల్ ఆధ్వర్యంలో ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమంపై రెండు రోజుల వర్క్ షాప్ గురు వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. పావని, ఉన్నత్ భారత్ అభియాన్ రీజనల్ కోఆర్డినేట్ ఇన్స్టిట్యూట్, ఆంధ్రా యూనివర్సిటీ నుంచి వచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ కళాశాల యు.బి.ఎ విభాగం వారికి అభినందనలు తెలిపారు. దేశాభివృద్ధిలో యువతను భాగస్వాములుగా చేర్చడం కోసం కేంద్ర మానవ వనరుల శాఖ ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని చెప్పారు . ఇందులో భాగంగా తమ కళాశాల సమీప గ్రామాలైన కొండ్రుప్రోలు, కొమ్ముగూడెం, వెంకట్రామన్నగూడెం, పడాల, కడియద్ద గ్రామాల అభివృద్ధికి కళాశాల యు.బి.ఎ సెల్ కృషిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రా యూనివర్సిటీ యు.బి.ఎ నోడల్ అధికారి ప్రొఫెసర్ జి.నాగరాజా పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. డాక్టర్ బి. పావని మాట్లాడుతూ యు.బి.ఎ ఆశయాలు, లక్ష్యాలను వివరించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న కళాశాలలోని విద్యార్థులు తమ సమీప గ్రామాల్లో ఉండే సమస్యలను విశ్లేషించి, పరిష్కారాన్ని సూచించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు . డాక్టర్ వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్శిటీ నేల శాస్త్రం శాస్త్రవేత్త డాక్టర్. వి. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం , నీటి వనరుల వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ఇస్మాయిల్, వివిధ విభాగాల అధిపతులు, యు.బి.ఎ. కోఆర్డినేట్ సల్మాన్ బాషా విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.